క్లుప్తంగా

సీఎంను కలిసిన ఏడీసీసీబీ చైర్‌పర్సన్ లిఖిత



సీఎం జగన్‌ను కలిసిన ఏడీసీసీబీ చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మన్ వీరాంజనేయులు

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని శుక్రవారం విజయవాడలో ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత, మాజీ చైర్మన్ ఎం వీరాంజనేయులు కలిశారు. విజయవాడ ఏ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఆప్కాబ్ వజ్రోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఎంను వారు మర్యాదపూర్వకంగా కలిసి, నందీశ్వర విగ్రహాన్ని బహూకరించారు.

అర్హులకు పథకాలు అందించండి



నియామకపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించాలని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి వలంటీర్లకు సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గుంతకల్లు మున్సిపాల్టీ పరిధిలోని వివిధ వార్డుల్లో కొత్తగా ఎంపికైన 23 వార్డు వలంటీర్లకు ఆయన నియామకపత్రాలను అందజేశారు. వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధుల్లా పనిచేయాలని చెప్పారు. సీనియర్ అసిస్టెంట్ ఫైజుల్లా, కౌన్సిలర్లు కెవి.నాగరత్న, 14వ వార్డు ఇన్‌చార్జ్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు



ప్రజల సమస్యలు తెలుసుకుంట్ను కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి

తాడిపత్రి: రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి పేర్కొన్నారు. ప్రతాప్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం ఆయన వెలమకూరులో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. గ్రామంలో నెల కొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పలువురు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తాలమని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ సరస్వతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ ట్యాంకుల్లో చేపలు పడితే చర్యలు

గుంతకల్లుటౌన్: మున్సిపల్ సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో చేపలు పడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున హెచ్చరించారు. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పాత సమ్మర్‌స్టోరేజీ ట్యాంక్‌లో చేపలు పట్టడానికి వల వేసినట్లు వాటర్‌వర్క్స్ సిబ్బంది గుర్తించారు. వారిని పట్టుకునేందుకు వెళ్లేలోపు ట్యాంకులో వలను వదిలేసి పారిపోయారు. విషయం తెలియడంతో కమిషనర్ శుక్రవారం ఉదయం ఎస్ఎస్.ట్యాంకును పరిశీలించారు. వల బయటకు తీయించి వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ ప్రజలకు నీటిని అందించే సమ్మర్‌స్టోరేజీ ట్యాంకుల్లో చేపలు పట్టేందుకు వెళ్లిన వారు ఎవరైనా ఉపేక్షించేది లేదన్నారు. రిజర్వాయర్‌ల వద్ద రాత్రి వేళ గస్తీని ఏర్పాటు చేయిస్తామన్నారు. మున్సిపల్ ఏఈ శ్రీకాంత్, వాటర్ వర్క్స్ సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి



రేషన్ వాహనాన్ని పరిశీలిస్తున్న డీఎస్ఓ శాభారాణి

పెద్దవడుగూరు : రేషన్‌షాపుల డీలర్లు, ఎండీఎం ఆపరేటర్లు రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి శోభారాణి పేర్కొన్నారు. శుక్రవారం పెద్దవడుగూరులో పర్యటించారు. ఇటీవల మిడుతూరుకు చెందిన ఓబులేసు అనే వ్యక్తి గ్రామంలో ఎండీయూ ఆపరేటర్ ద్వారా రేషన్ సరఫరా కాలేదని ఫిర్యాదు చేయడంపై విచారణ చేపట్టారు. పెద్దవడుగూరులో వాహనాల ద్వారా రేషన్ ఇళ్ల వద్దకు చేరుతోందా లేదా అనే అంశాన్ని కార్డుదారులతో అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ నాగభూషణ, డీటీ వెంకటేశ్వరమ్మ ఉన్నారు.

జగనన్నతోనే సుభిక్ష పాలన



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

- ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

పామిడి: ముఖ్యమంత్రి జగనన్న నాయకత్వంలో రాష్ట్రంలో సుభిక్ష పాలన సాగుతోందని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నారు. శుక్రవారం వంకరాజుకాలువ గ్రామంలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమానికి ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు అందించిన లబ్ధిని వివరించారు. స్థానికులు సీసీరోడ్లు, డ్రైనేజీలు, పింఛన్లు, ఇళ్లు, పెన్నప్ప గుడి నుంచి గ్రామంలోకి తారురోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలంటూ ఈసందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా సీఎం జగన్ సర్కారు పాలన సాగిస్తున్నారన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్లు పెమ్మక చెన్నకేశవరెడ్డి, గౌరప్ప, నాయకులు జోజోడే కుమార్, నరసింహ, లక్ష్మీనారాయణ, ఫకృద్దీన్, మాబు, ధనుంజయ, గోపాల్‌నాయక్, నెల్లి హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'గడప గడపకూ'

తాడిపత్రి అర్బన్: ప్రజల సమస్యలు పరిష్కరించడానికే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 6వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా ప్రభుత్వం నుంచి నాలుగేళ్లలో అందిన లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్నామన్నారు. ప్రజల కోసమే పని చేస్తున్న సీఎం వైఎస్.జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు.

ఓపెన్ స్కూల్ పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం పోస్టర్లను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శుక్రవారం ఆయన కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందరికీ విద్య అందించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వివిధ కారణాల రీత్యా చదువుకు దూరమైన వారు ఓపెన్ స్కూల్ ద్వారా వారి ఆకాంక్షను నెరవేర్చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సూర్య హైస్కూల్ బాబయ్య, సర్పంచు పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణ వాహనం ప్రారంభం

తాడిపత్రిఅర్బన్: తాడిపత్రి మున్సిపాలిటీకి అల్ట్రాటెక్ యాజమాన్యం చెత్త సేకరణ వాహనాన్ని విరాళంగా అందజేసింది. నూతన వాహనానికి శుక్రవారం స్థానిక వైఎస్సార్ సర్కిల్ వద్ద ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పూజ చేసి జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపాలిటీ అవసరాన్ని గుర్తించి వాహనాన్ని విరాళంగా ఇచ్చిన అల్ట్రాటెక్ పరిశ్రమ ప్రతినిధులకు ఈసందర్భంగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డితో పాటు అల్ట్రాటెక్ పరిశ్రమ ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

యాడికి: పార్టీల కతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన బోయరెడ్డిపల్లెలో పర్యటించారు. సమస్యలు తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వం అందించిన పథకాలను వివరించారు. ఈసందర్భంగా గ్రామంలో టీడీపీకి చెందిన కుక్కల చిన్న ఓబులేసు, పడమల ఓబులేసు,బాల గుర్రప్ప, గురుమోహన్, శ్రీకాంత్, గంగన్న, రామాంజి, రామకృష్ణ, ఆదినారాయణ, బాలన్న, లక్ష్మీనారాయణ, పుల్లారెడ్డి, వెంకటరాముడు, ప్రసాద్, హరినాథ్ కుటుంబాలతో పాటు మరో 15 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి హర్షవర్ధన్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెన్నప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, శివరామిరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, నాయకులు మారుతి, రామకృష్ణ, గంగన్న, వెంకట శివ, హరినాథ్, హరికృష్ణ, మల్లికార్జున, రామిరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్.జగన్ పాలన సాగుతోందని వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నందలపాడు సచివాలయ పరిధిలోని వార్డుల్లో పర్యటించారు. ఆయన స్థానికులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు పేరం ప్రతాప్‌రెడ్డి, సునీల్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

అర్బన్ హెల్త్ సెంటర్ పనుల తనిఖీ

గుత్తి: పట్టణంలోని జంగాల కాలనీలో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ నెలాఖరుకు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కమిషనర్ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈ సాయి, బిల్లు కలెక్టర్ చంద్ర, మేనేజర్ ఇమామ్ హుస్సేన్ పాల్గొన్నారు.

అన్నదమ్ముల మధ్య ఘర్షణ

గుత్తి రూరల్: కొజ్జేపల్లిలో చిన్నపాటి విషయంపై అన్నదమ్ములు ఘర్షణ పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన ఓబులేసు, నాగరాజు మధ్య కొన్ని రోజులుగా గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం చిన్నపాటి విషయంపై ఇద్దరు గొడవ పడ్డారు. ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగి పరస్పరం దాడులు చేసుకున్నారు. ఘర్షణలో సర్ది చెప్పేందుకు వెళ్లిన నాగరాజు భార్య సులోచనకు గాయాలయ్యాయి. సులోచనను గుత్తి ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యే చొరవతో లోఓల్టేజీ సమస్య పరిష్కారం



మేడిమాకులపల్లి సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్

పెద్దవడుగూరు : మేడిమాకుపల్లి, తెలికి గ్రామాల్లో లోఓల్టేజీ సమస్యను పరిష్కరించినట్లు ట్రాన్స్‌కో ఏఈ షఫీ తెలిపారు. శుక్రవారం మేడిమాకులపల్లి సచివాలయం వద్ద కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ చితంబరరెడ్డి, నాగేశ్వరావు మాట్లాడుతూ గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించినప్పుడు ప్రజలు లోఓల్టేజీ సమస్యను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి దృష్టికి తీసుకెళ్లారన్నారు. స్పందించిన ఎమ్మెల్యే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించారన్నారు.

శనగలగూడూరులో కొనసాగుతున్న పోలీస్ పికెట్

పుట్లూరు: మండలంలోని శనగలగూడూరులో పోలీస్ పికెట్ కొనసాగుతోంది. శుక్రవారం సీఐతో పాటు ముగ్గురు ఎస్ఐలు, 40 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. గ్రామంలో రెండు వర్గాల మధ్య ఏర్పడిన వివాదం నేపథ్యంలో బందోబస్తు కొనసాగిస్తున్నట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

యాడికి: రాయలచెరువులో స్కూటీపై నుంచి పడి ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు..గ్రామానికి చెందిన ఇబ్రహీం బస్టాండు సమీపంలో టీ తాగి స్కూటీపై ఇంటికి వెళుతుండగా ఎదురుగా లారీ వచ్చింది. లారీని తప్పించక్రమంలో అదుపుతప్పి కిందపడ్డాడు. కాలికి తీవ్రగాయాలు కావడంతో అతడికి స్థానిక ఆస్పత్రికి తరలించారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

గార్లదిన్నె: రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని ఏఓ సోమశేఖర్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో అధికారులు వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. కోటంక రైతు భరోసా కేంద్రంలో ఏఓ మాట్లాడుతూ మండలంలో సాధారణసాగు విస్తీర్ణం 16,705 ఎకరాలు ఉండగా ఇప్పటి వరకు 6 వేల ఎకరాలు మాత్రమే వేరుశనగ సాగు చేశారన్నారు. ఉలవలు, పెసర, అలసంద, కొర్ర వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలన్నారు.

పట్టు పరిశ్రమపై అవగాహన

పామిడి: దేవరపల్లి గ్రామంలో శుక్రవారం రైతులు వైఎస్సార్ పట్టుబడి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పట్టుపరిశ్రమ శాఖకు సంబంధించిన పలు అంశాలపై ఆశాఖ ఏడీ అంజనేయులు అవగాహన గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

నేడు ఎమ్మెల్యే రాక

నార్పల : నడిమిదొడ్డి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ, అంగన్‌వాడీ భవనాలను ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి శనివారం సాయంత్రం ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రఘునాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి తెలిపారు. అదే గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారన్నారు.

'నా భూమి-నా దేశం' విజయవంతం చేద్దాం

యల్లనూరు: పంచాయతీల్లో ఈనెల 9 నుంచి ఆగస్టు 15వ తేదీ వరకు నాభూమి-నాదేశం, నేల తల్లికి నమస్కారం-వీరులకు వందనం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపీడీఓ వీరరాజు తెలిపారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజల్లో దేశభక్తిని ప్రేరేపించేందుకు అమృత్ మహోత్సవాల్లో భాగంగా నాభూమి-నాదేశం, నేలతల్లికి నమస్కారం- వీరులకు వందనం కార్యక్రమాన్ని అన్ని పంచాయతీల్లో జరపాలన్నారు. గ్రామాల నుంచి పంచాయతీలకు మట్టిని సేకరించి సేకరించిన మట్టి కలశాలను మండల కేంద్రానికి చేర్చాల్సి ఉంటుందన్నారు.

నెట్‌వర్క్ ప్లాన్లు సిద్ధం చేయండి

గుంతకల్లుటౌన్: పట్టణంలోని వార్డు సచివాలయాల వారీగా సర్క్యులేషన్ నెట్‌వర్క్ ప్లాన్లు సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. శుక్రవారం కౌన్సిల్‌హాల్‌లో వార్డు ప్లానింగ్ కార్యదర్శులు, లెసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్‌తో సమావేశం నిర్వహించారు. మాస్టర్‌ప్లాన్ ప్రకారం ఏఏ రోడ్లు విస్తరణ చేయాలి, ప్రజల విజ్ఞప్తుల మేరకు వెడల్పు చేయాల్సిన రోడ్లు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని నెట్‌వర్క్స్ ప్లాన్లు సిద్ధం చేయాలన్నారు. టీపీఎస్ అబ్దుల్‌సత్తార్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ మురళీ, సీనియర్ అసిస్టెంట్ రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే సచివాలయ సేవలు

- జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, ఆలూరు సాంబశివారెడ్డి



సలకంచెరువు ఆర్బీకేని ప్రారంభించిన జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల: ప్రజల చెంతకే సేవలు అందించాలన్న ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, డా.వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారని జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. శుక్రవారం తరిమెలలో గ్రామ సచివాలయం, ఆర్బీకే, నిదనవాడలో గ్రామ సచివాలయం, ఆర్బీకే, సలకంచెరువులోఆర్బీకే, పెరవలిలో గ్రామ సచివాలయం, ఆర్బీకే, సీ.బండమీదపల్లిలో డాక్టర్. వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఏపని కావాలన్న జన్మభూమి కమిటీ సభ్యులు చెబితేనే జరిగేదన్నారు. కాని జగనన్న ప్రభుత్వంలో సచివాలయం వ్యవస్థలో నియమింపబడిన వలంటీర్ ప్రజలకు వద్దకే వచ్చి ప్రభుత్వ సేవలందిస్తున్నారన్నారు. ఆర్బీకేలతో రైతులకు ఎరువులు, విత్తనాలు గ్రామాల్లోనే అందుతున్నాయన్నారు. డాక్టర్. వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లతో ప్రజలకు వైద్య సేవలందించడ మేగాక, ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇంటి వద్దకే వచ్చి వైద్య సేవలందిస్తున్నారన్నారు. డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తరిమెల రంగారెడ్డి, సర్పంచ్‌లు ఆదినారాయణరెడ్డి, ఓబిలేసు, రంగస్వామి, శ్యామలమ్మ, సరోజమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, ఎంపీటీసీ సునీత, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎస్‌వీనారాయణ, నాయకులు చెన్నకేశవులు, వెంకటనారాయణ, నారాయణస్వామి పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందిస్తున్న చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపీపీ విశాలాక్షి

గుత్తి: గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపీపీ విశాలాక్షి అన్నారు. పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో శుక్రవారం సీడీపీఓ ఢిల్లీశ్వరి ఆధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ(టీహెచ్ఆర్) కిట్ల పంపిణీ, తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. డాక్టర్ విష్ణుమూర్తి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నాగేశ్వరి, ప్రియాంక, శ్రీదేవి, షాహిదా, లక్ష్మీనారాయణమ్మ, గౌరి, కృష్ణవేణి, వైఎస్సార్ పట్టణ కన్వీనర్ పీరా, షఫి, రాము తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : క్రిష్టిపాడు, తెలికి గ్రామాల్లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేటర్ విజయబాస్కర్, హెల్త్ సూపర్‌వైజర్ జయమ్మ, ఏఎన్ఎం రజిని, ఎంఎల్‌హెచ్‌పీ లిఖిత సాయి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గార్లదిన్నె: కల్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు,వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ ఉమాశంకరమ్మ,ఎంపీటీసీ షాకీరా, వైఎస్సార్‌సీపీ నాయకులు కేశవయ్య, బృందావన్ రామాంజనేయులు, మాబు, రవికుమార్, సూపర్‌వైజర్ జ్యోతి పాల్గొన్నారు.

పామిడి: పామిడి 3వవార్డుతో పాటు అనుంపల్లి, దేవరపల్లి, కత్రిమల, కోనేపల్లిలో శుక్రవారం వైస్ ఎంపీపీ కాయల మహేష్, సర్పంచ్‌లు వై సూర్యనారాయణ, పెమ్మక చంద్రశేఖర్, నారాయణస్వామి, వెంకటేష్‌నాయక్, సీ అబ్దుల్‌రజాక్, సూరి గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రామలక్ష్మి, లక్ష్మీనారాయణమ్మ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం అనంత సాగర్ కాలనీలో గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీహెచ్ఆర్ఎఫ్ఎస్ యాప్ ద్వార గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. గర్భిణులు, బాలింతల్లో రక్త హీనత లేకుండా చేసేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ఐసీడీఎస్ నోడల్ ఆఫీసర్ వనజాక్షి, సూపర్ వైజర్ నాగమణి, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వైస్ ఎంపీపీ చింబిలి ప్రభావతి పేర్కొన్నారు. జీ.కొట్టాల గ్రామ సర్పంచ్ రామాంజినమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తల్లీ బిడ్డ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందిస్తోందన్నారు. ఇదిలా ఉండగా పాతకొత్తచెరువు సర్పంచ్ మల్లికార్జున ఆధ్వర్యంలో కిట్లు పంపిణీ చేశారు.

యల్లనూరు: ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం తీసుకోవడం వల్ల గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత తగ్గుతుందని సర్పంచు రామాంజులరెడ్డి అన్నారు. తిరుమలాపురంలో శుక్రవారం గర్భిణులు, బాలింతలకువైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. అంగన్వాడీ కార్యకర్త శ్యామలాదేవి ఉన్నారు.